
# అప్పారావు అద్దె ఇల్లు



ఎమ్.ఆర్.వి. సత్యనారాయణమూర్తి

"ఒరేయ్ శంకూ! నీ రూము చాలా బాగుంది. నాక్కూడా ఇలాంట్ది రూము చూసిపెట్టాలి" అంటూ కిటికీ వద్ద నిలబడి రోడ్డుపై వెళ్ళే జనాన్ని చూస్తూ షర్ట్ వేసుకుంటున్న అప్పారావు మిత్రుడు శంకర్రావుని తెగ మెచ్చుకోసాగాడు.

శంకర్రావు ఈ పొగడ్తలను పట్టించుకోవడం లేదు. చాలా టెన్షన్‌లో వున్నాడు.

"నీ కబుర్లు తీరుబడిగా వింటాను. ముందు నువ్వు గమ్మున తెమిలి బయటపడు. లేకపోతే మా ఇంటి రాక్షసుడు వస్తాడు."

"ఇంటి రాక్షసుడా? ఎవర్రా? కొత్తగా లంక నుంచి వచ్చాడా?"

"ఆ...ఆ...లంక నుంచి అంటే బొబ్బర్లంక నుంచే వచ్చి ఈ భాగ్య నగరంలో ఇల్లు కట్టాడు. రోజూ ఉదయాన్నే వచ్చి అద్దెకిచ్చిన పోర్షన్లలో ఎవరైనా అతిథులొచ్చారేమోనని పరామర్శించి వెళ్తాడు."

"ఆహా! అయితే చాలా జాలి గుండెగలవాడన్న మాట. పూర్వ కాలం వాళ్ళందరూ అంతేరా శంకూ!"

పూర్వ కాలం లేదూ. హైటెక్ కాలం లేదూ. నువ్వు ముందు బయటికెళ్ళి వీధి చివర్న నుంచో. నేను వచ్చి కలుస్తాను. వెళ్ళు" అని అద్దం ముందు నిలబడి క్రాఫ్ దువ్వుకుంటున్న అప్పారావుని తొందరపెట్టసాగాడు. ఈలోగా ఇంటి యజమాని గుర్నాధం వచ్చాడు.

"ఏమయ్యా శంకర్రావూ! అతిథులొచ్చినట్లు నాతో చెప్పలేదేం"

"హిహిహి...వీడు నా బాల్యమిత్రుడు అప్పారావు. రాత్రి పొద్దుపోయాక వచ్చాడు" అంటూ విధిలేని పరిస్థితుల్లో అప్పారావుని ఇంటి యజమానికి పరిచయం చేశాడు.

"ఎన్నాళ్లుంటాడు నీ మిత్రుడు?"

"అబ్బే! ఎక్కువ రోజులుండడండి. ఇదిగో ఇప్పుడే ఇళ్ళ వేటకు బయల్దేరుతున్నాం...ఈలోగా మీరొచ్చారు."

"సరే! దానికేం భాగ్యం? శంకర్రావ్ ఫైవ్ రుపీస్ కొట్టించు నాయనా...నేవెళ్లిపోతాను."

"ఫైవ్ రుపీస్ ఎందుకురా? కాఫీ త్రాగుతాడా?" అంటూ చెవిలో గుసగుసలాడుతున్న అప్పారావుని నోరు మూసుకోమని చెప్పి గుర్నాధానికి ఐదు రూపాయలిచ్చాడు శంకర్రావు.

"వెరీగుడ్. నువ్వు మాట మీద నిలబడే మనిషివయ్యా. అందుకనే 'మనీ' తర్వాత నిన్నే లైక్ చేస్తానోయ్. బయటికి వెళ్తున్నారు కదా. వచ్చేటప్పుడు ఓ డజను బత్తాయిలు పట్రా శంకర్రావ్."

"అలాగేనండీ" అని బదులు చెప్పి మిత్రుడితో బయటపడ్డాడు శంకర్రావు.

"ఒరేయ్ శంకూ! నాకు యిందాకట్నుంచీ ఒక సందేహం బుర్రో తొలిచేస్తోందిరా. నువ్వు మీ ఇంటి ఓనరుకి ఐదు రూపాయలు ఎందుకిచ్చినట్లు?"

"ఎందుకా? నువ్వు పెందరాళే రూము నుంచి బయటపడనందుకు. ఆయనకు పన్ను చెల్లించాను."

"నువ్వు చెప్పేది నాకేమీ అర్థం కాలేదు. దయచేసి వివరంగా చెప్పరా బాబూ!"

"గుర్నాధం ఇంట్లో అద్దెకున్న వాళ్ళ యింటికి చుట్టాలు కానీ, అతిథులు కానీ వస్తే మనిషి ఒక్కింటికి ఐదు రూపాయలు ఆయనకు విజిటర్సు ట్యాక్సుగా చెల్లించాలి."

"విజిటర్స్ ట్యాక్సేమిటిరా? హైద్రాబాదులో కొత్తగా వసూలు చేస్తున్నారా? ఈ ట్యాక్సు!"

"అంటే ఈ ఇంట్లో దిగిన వ్యక్తికి సంబంధించిన వారు సదరు బాత్‌రూమూ, లెట్రినూ వాడుకున్నందుకు మనిషి ఒక్కింటికి ఐదు రూపాయలు ట్యాక్స్ చెల్లించాలి గుర్నాధానికి."

"హరినీ! మీ గుర్నాధం 'అహ నా పెళ్ళంట' సినిమాలో కోట శ్రీనివాసరావు కేరక్టరన్నమాట.

"అంతేకాదు. వచ్చిన అతిథి రెండు రోజులు దాటి వుంటే వారం రోజుల రెంటు ఎగ్‌స్ట్రా మేం పే చెయ్యాలి."

"అమ్మో! అమ్మో! ఎంత అన్యాయం. ఇటువంటి మనిషిని ఎక్కడా చూడలేదు. ముందు కాస్త టిఫిను తిని ఆత్మారాముడ్ని తృప్తి పరిచి ఇళ్ల వేటకు దిగుదాం."

* * *

"ఒరేయ్ శంకూ! కాళ్ళు పీక్కుపోతున్నాయిరా. తిరగలేక చస్తున్నాం. ఒక్కడూ మనకు గది అద్దెకిచ్చి చావడేం?"

"ఆ...ఇస్తారు. పెనుగొండ నుంచి పెద్ద అందగాడు వచ్చాడని డోలూ, సన్నాయితో స్వాగతం పలికి మరీ ఇస్తారు. మొహం చూడు మొహం...ఎలా వుందో?"

"నన్ను డిస్కరేజ్ చెయ్యకురా! ఇదిగో ఈ ఇంటి ముందు 'టులెట్' బోర్డు కనబడుతోంది."

## స్టేజ్ షోల కల్చర్

ఒకప్పుడు తెలుగు సినీనటులు స్టేజ్ షోలలో డబ్బు తీసుకోకుండా ఉచితంగా పాల్గొనేవారు. హిందీ తారలను ఆదర్శంగా తీసుకుని తెలుగు నటీనటులు కూడా భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసుకుంటున్నారు. అక్కినేని షష్టిపూర్తి వేడుకల్లో రాశి డాన్స్ చేసినందుకు లక్షరూపాయలు తీసుకుందట. ఇదే విధంగా అందరు ఆర్టిస్టులు చేస్తున్నారు.



"నేను మాత్రం పిలవను. కావలిస్తే నువ్వే పిలు."

"సర్లేరా! నువ్వు నా పక్కనుండు చాలు. మిగతా కథ నడిపిస్తాను చూడు. అమ్మా! అమ్మా!" అని పిలిచాడు అప్పారావు. ఇంటి లోపలి నుంచి "ఇవాళేం మిగల్లేదు. పక్కింటికి పో" అని ఓ స్త్రీ కంఠం బదులివ్వడంతో అప్పారావు కుదేలైపోయాడు. 'ఎవరమ్మా పిలుస్తున్నారు' అని ఒక ముసలావిడ అడగడం 'ఆ ఎవరో ముష్టివాళ్లు బామ్మా!' అని మనవరాలు చెప్పడం వాకిట్లో వున్న వీళ్ళిద్దరికీ స్పష్టంగా వినిపించింది. అప్పారావూ, శంకర్రావూ ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు.

మళ్ళీ ఇంకోసారి ట్రై చేస్తానని అప్పారావు గొంతు సవరించుకుని "ఎక్స్క్యూజ్‌మీ మేడం! ఒకసారి డోర్ ఓపెన్ చేస్తారా?" అని టీ.వి యాంకర్‌లా అడిగాడు. లోపల్నుంచి "అమ్మాయ్! ఎవరో ఇంగ్లీషులో మాట్లాడుతున్నారే చూడు ఒకసారి. ఆ టి.వి ముందు నుంచి లేచిరామ్మా!" అనడం ఆ అమ్మాయి "నీకు తెలీదు బామ్మా! ఈ మధ్య ఇంగ్లీషు ముష్టాళ్ళు కూడా తయారయ్యారే" అని విసుగ్గా చెప్పడం వీళ్ళకి మరింత స్పష్టంగా వినిపించింది.


"మేడం! మేం ఇంగ్లీషు బెగ్గర్సు కాదు. ఇల్లు అద్దెకిస్తారని బోర్డు చూసి వచ్చాం" అని అప్పారావు మరింత గట్టిగా చెప్పడంతో మనవరాలు తలుపు తీసి లోపలకు ఆహ్వానించింది.

"బామ్మా! ఇల్లు అద్దెకు కావాలిట" అని వారిరువురిని బామ్మగారికి అప్పజెప్పి టీ.వీ చూడటంలో నిమగ్నురాలయింది మనవరాలు.

కాల్గేట్ ఎడ్వర్‌టైజ్‌మెంటులా పళ్ళన్నీ కనిపించేటట్లుగా నవ్వి "నమస్కారం మామ్మగారూ!" అని అప్పారావు అతి వినయంగా నమస్కరించగానే, సి.ఎంకు వేసే పూలదండని తనిఖీ చేసే సెక్యూరిటీ గార్డులా బామ్మగారు అప్పారావుని నఖశిఖ పర్యంతమూ స్కాన్ చేసి "నీ పేరేమిటి నాయనా?" అని ప్రశ్నించింది.

ఈ భాగ్య నగరంలో మొట్టమొదటిగా ఆప్యాయంగా తన పేరు అడిగిన బామ్మగారికి మనసులోనే థౌజండ్ టైమ్స్ థ్యాంక్స్ తెలుపుకొని చేతులు కట్టుకొని "నా పేరాండి! అవధానుల భారతీ చంద్రశేఖర దుర్గా ఏడుకొండల వరాహలక్ష్మీ నరసింహ అప్పారావండి" అని బరువుగా గాలి వదిలి మరీ చెప్పాడు.

"ఎంత మంచి పేరు? ఎక్కడ పని చేస్తున్నావు? జీతం ఎంత యిస్తారు నాయనా" అని అడిగి "నిలబడి వున్నారే! కూర్చోండి" అనగానే ఇద్దరూ అనుకోకుండా అధికార పార్టీ ఎమ్మెల్యే టికెట్ లభించిన అభ్యర్థుల్లా ఎదురుగా వున్న సోఫాలో



## ముద్దులు

[illegible] వడకల గాలి
కదురు తిప్పిందంటె
పొరమీద ఎదమీద
పెదవులావని ముద్దు

మనసుపడి మాటాడు
మోజు మలకలు తిరిగి
పెదవి గడపను దాటి
రాకపోతే ముద్దు

కంటి కాటుక రేక
కైజారు కొసకాటు
గుండె దిగువాటులో
గాటు తేనియ ముద్దు

పూస గుచ్చిన ఆశ
ఊసులాడక పోతె
ఊహదారపు ముద్దుల
సిగ్గు తొడిమలె ముద్దు

గురుతు గిలిగింతలో
పొలిగింత మొదలైయ్యి
ఒళ్లంత పాకినా
ఒళ్లు తెలియని ముద్దు

- సాంధ్యశ్రీ

కూర్చున్నారు.

"ఓ ప్రైవేట్ ఫరంలో నిన్ననే జాయినయ్యాను. జీతం నెలకు ఆరు వేలు యిస్తారండి."

"బాగుంది నాయనా! సిగరెట్లు కాలుస్తావా?"

"అబ్బే లేదండీ! వక్క పొడి కూడా అలవాటు లేదండి."

"సినిమాలు ఎక్కువగా చూస్తావా?"

జాగ్రత్తగా సమాధానం చెప్పమని శంకరావు తొడ మీద గిల్లడంతో ఎలర్టపోయాడు అప్పారావు.

"సినిమాలండీ! చిన్నప్పుడెప్పుడో 'మాయాబజార్' చూశానండి. మళ్ళీ అటువంటి సినిమా రాలేదని చూడలేదండి."

"చూశావా శంకూ! ఈసారి మనదే విజయం. నాకు ఎడం కన్ను కూడా అదురుతోంది. శుభం జరుగుతుందన్న నమ్మకం ఏర్పడుతోంది" అన్నాడు అప్పారావు, శంకర్రావు చెవిలో గుసగుసలాడడం బామ్మగారు చూసి "ఏమిటి ఇద్దరూ మాట్లాడుకుంటున్నారు?" అని అడగ్గానే ఇల్లు బాగుంది అని అంటున్నాడండీ అని అప్పారావు వైపు తిరిగి "ఎడం కన్ను అదిరితే ఆడవాళ్ళకు శుభం జరుగుతుందిరా ఫూల్. మనకి కాదు. జాగ్రత్తగా మాట్లాడు" అన్నాడు.

బామ్మగారు ఒకసారి కళ్ళజోడు తీసి శుభ్రంగా తుడుచుకుని కళ్ళకు తగిలించుకుని మరింత ఎక్స్‌రే చూపులతో అప్పారావుని పరిశీలించింది.

"చూడు నాయనా! అప్పారావూ! నీకు పెళ్ళయ్యిందా?" అని అడిగింది.

"అయ్యింది బామ్మగారు. ఇది ఆషాడ మాసం కదా. వచ్చే శ్రావణంలో కాపరానికొస్తుంది."

"ఏమిటీ? నీకు పెళ్ళయిపోయిందా? అమ్మాయ్! వీళ్ళను బయటకు పొమ్మను" అని విసవిసా నడుచుకుంటూ లోపలకు వెళ్ళిపోయింది బామ్మగారు.

సోఫాలో కళా విహీనంగా నిశ్చేష్టులై పోయిన వారి వద్దకు వచ్చింది మనవరాలు.మీరు బయటకు నడిస్తే మేము తలుపు వేసుకుని టీ.వి చూస్తాం" అని సందేశమిచ్చే ఆమె చూపులను అర్థం చేసుకుని కిక్కురుమనకుండా బయటకు వచ్చారిద్దరూ.

"ఒరేయ్ శంకూ! ఈ సిటీ వాళ్ళ మెంటాలిటీ అర్థం చేసుకోవడం చాలా కష్టంరా. మనం ఇంత క్రితం ఇల్లు అడిగిన వాళ్ళకు పెళ్ళవలేదని చెబితే బ్రహ్మచారులకు గది అద్దెకు యివ్వం పొమ్మన్నారు. ఇక్కడేమో వీళ్ళతో పెళ్ళయ్యింది అని చెప్పగానే వీళ్ళూ ఇల్లు అద్దెకు ఇవ్వం పొమ్మన్నారు. ఎలారా వేగేది వీళ్ళతో?"

"ఒరేయ్ ఇడియట్! ఈ బామ్మగారు ఇల్లు అద్దెకిస్తాం అన్న బృహత్తర ప్రణాళికతో కాణీ ఖర్చులేకుండా మనవరాలికి పెళ్ళి చూపులు నిర్వహిస్తోంది. అదీ విషయం."

"అందరూ పెళ్ళి కొడుకుల కోసం చెప్పులరిగేటట్లు తిరుగుతుంటే ఈ బామ్మగారు గుమ్మం దాటకుండా వరుల్ని తన వద్దకే రప్పించుకుంటోందా? ఆహా! ఎంత గొప్ప బుర్రరా ఆవిడది."

"బామ్మగారి బుర్రను తీరుబడిగా మెచ్చుకుందువుగానీ అదిగో ఆ డాబా యింటికి 'టులెట్' బోర్డు వేలాడుతోంది. నువ్వు నోరెత్తకు. నేను మాట్లాడతాను."

"అలాగేరా! నన్నొక ఇంటి వాడ్ని చేసే బాధ్యత నీదే. దాని కోసం నువ్వు నిప్పుల్లో దూకమన్నా దూకుతాను."

"షెధవ సాహస కృత్యాలు నువ్వేమీ వెలగబెట్టక్కర్లేదు. నోర్మూసుకొని రా" అని అప్పారావుని గదిమి 'ఎవరండీ లోపల' అని తలుపుతట్టాడు శంకర్రావు.

"ఎవరూ? జనాభా లెక్కలవాళ్ళా?"

"కాదండీ!"

"రేషను కార్డు తనిఖీ వాళ్ళా?"

**(66వ పేజీ చూడండి)**

**మదరాసు తెలుగు అభ్యుదయ సమాజం ఆధ్వర్యంలో జూలై 11వ తేదీన చెన్నైలోని సర్‌పిట్టి త్యాగరాయశెట్టి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకములు పంపిణీ చేస్తున్న దృశ్యం. కార్యక్రమంలో పాల్గొన్న సర్వశ్రీ నాప హేమభూషణము, గుడిమెట్ల చెన్నయ్య, పేరిశెట్ల భాస్కరుడు, తదితరులు.**






చేతికి "ఉంగరం" ఎందుకు?

"పర్స్" పోతే "పిండి" రుబ్బుకుండా వుండేందుకు!

* * *

మన "వైద్య రంగం" ఎందులో "ముందడుగు" వేసింది?

"రొంప"కి కూడా "ఎక్స్‌రే" తియ్యడంలో!

* * *

"తిక్క శంకరయ్య"కు జోడీ ఏది?

"తింగర బుచ్చి"

* * *

"నిశానీ"వ్యక్తికి "విద్యామంత్రి" పదవి యిస్తే...?

పరీక్షలుండవు!

* * *

"వేద పండితులు" తీసే సినిమాకి ఏం "టైటిల్" పెడతారు?

"స్వాధ్యా యజ్ఞాన యజ్ఞం"

* * *

"కాంత"కీ "కనకాని"కీ తేడా ఏంటి?

ఒకటి అరుస్తుంది, రెండోది మెరుస్తుంది.

* * *

"ఆంధ్ర రాష్ట్రం"లో "పద్మశ్రీ" బిరుదు ఎవరికివ్వవచ్చు?

ఓ ఏడాదిలో "కరెక్టు"గా వున్న "కరెంటు బిల్లులు" వరుసగా "మూడుసార్లు" అందుకున్న వాడికి!

* * *

కొన్ని శాఖలలో "పని" కావాలంటే...?

మనుషుల్ని మేపాలి!

* * *

బ్రిటిష్ వాళ్ళ కట్టడానికీ, మన కట్టడానికీ "తేడా" ఏమిటి?

"సిమ్మెంట్" వాళ్ళు బస్తాల లెక్కన వాడితే, మనం చెంచాల్లెక్కన వాడతాం

## అప్పారావు అద్దె ఇల్లు

(47వ పేజీ తరువాయి)

"కాదండి మహాప్రభో! ఇల్లు అద్దెకోసం వచ్చాము."

"అయితే లోపలకు రండి" అని సుమారు యాభై సంవత్సరాల వయసున్న వ్యక్తి తలుపు తీయగానే లోపలకు వచ్చాడు. ఇద్దర్నీ తీసుకెళ్ళి అద్దెకివ్వబోయే గది చూపించాడు. "అద్దె ఆరువందలు. కరెంటు, వాటర్ చార్జీలు ఎగ్స్ట్రా" అని చెప్పాడు. ఇద్దరికీ గది బాగా నచ్చింది.

"ఇంతకీ మీ జీతం ఎంతన్నారు?" అని అడిగాడు ఆ ఇంటి యజమాని అప్పారావుని. ఆరు వేలు అని చెప్పగానే "ఎల్.ఐ.సి చేశారా?" అని అడిగాడు. "ఇంకా లేదండీ!" అనగానే ఇంటి యజమాని అప్పారావు చెయ్యి పట్టుకుని "మీరు ఎల్.ఐ.సి నాకే చెయ్యాలి" అన్నాడు. సరే అలాగే మీకే పాలసీ చేస్తాను అని వాగ్దానం చేశాడు. శంకర్రావు కేసి తిరిగి మీరు కూడా ఎల్.ఐ.సి పాలసీ తీసుకోవాలనగానే విధిలేక సరేనన్నాడు శంకర్రావు.

ఎల్.ఐ.సితో పాటు తనకి పోస్టల్. ఆర్.డి.ఏజన్సీ వుందని,కుందేలు పిల్లల పెంపకం, టేకు చెట్ల పెంపకం, బొప్పాయి చెట్ల పెంపకం, మంచి గంధం చెట్ల పెంపకం వంటి 33 ఏజన్సీలున్నాయనీ ప్రతి నెలా ఏదో ఒక స్కీములో చేరాలని అన్నాడు.

ఆయన చెబుతున్న స్కీముల వివరాలు వినేసరికి తాము ఏ పని మీద వచ్చామో కూడా మర్చిపోయారిద్దరూ. రేపు వచ్చి అడ్వాన్సు యిస్తామని చెప్పి బయటపడ్డాడు.

"ఒరేయ్ శంకూ! ఇటువంటి జిడ్డు మనిషితో ఒక గంట సేపే వుండలేకపోయాము. ఇక రోజస్తమానం ఎలా పడగటం? వద్దురా బాబూ! వద్దు" అని తల పట్టుకున్నాడు అప్పారావు.

అదే వీధిలో మరో రెండిళ్ళు చూశారు. ఒకాయనైతే వాళ్ళ పిల్లల్ని రోజూ కాన్వెంట్‌కి తీసుకెళ్ళి అప్ప చెప్పాలనీ,ప్రతి ఆదివారం పిల్లల్ని పార్కుకు తీసుకు వెళ్ళాలనీ, నెలకొకసారి వాళ్ళ ఫ్యామిలీ అందరినీ సినిమాకు తీసుకు వెళ్ళాలని కండిషన్లు పెట్టాడు. పైగా తమ ఫ్యామిలీ మెంబర్లు తమతో కలిసిపోయే వ్యక్తే తమకు కావాలన్నాడు.

సాయంకాలానికి మిత్రులిద్దరూ ఇళ్ల వేటలో విసిగివేసారి పోయారు.

"ఒరేయ్ శంకూ! నాకు ఇప్పటికి జ్ఞానోదయం అయ్యిందిరా. మన గుర్నాధాన్ని మించిన మంచి మనిషి నాకు కనిపించడం లేదు. ఆయన కాళ్ళ మీదే పడి నీ రూంలోనే ఉంటాను. ఆయన ఎంత అద్దె ఇమ్మంటే అంతా యిస్తాను. అమ్మో! అమ్మో! అద్దె ఇంటికి ఇన్ని కండీషన్లా! మనం భరించలేం. అవునూ! గుర్నాధం గారు బత్తాయిలు తెమ్మన్నారు కదా! బత్తాయి లేమిటి, ఓ డజను ఆపిల్స్ కూడా పట్టుకెళదాం పదరా పద!" అంటూ అప్పారావు శంకర్రావుని పళ్ళ మార్కెట్ కేసి తీసుకెళ్ళాడు.